**విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ నిర్ణయము కొరకు ది.10-02-2021న బుధవారం ఉదయం గం.10-30 ని.లకు ప్రత్యేక అధికారి గారి ముందుంచబడిన అంశములు**

1/107- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్ - II పరిధిలో బుడమేరు దేవినగర్ నుండి రామవరప్పాడు పై వంతెన వరకు ప్రవహించున్నది. సదరు బుడమేరు ఇరువైపులా చాలా కాలనీలు అనగా రామకృష్ణాపురం, విజయదుర్గానగర్, మధురానగర్, కార్మికనగర్, దేవినగర్ అను పలు కాలనీలు ఉన్నవి. ఈ కాలనీల లోని కొంతమంది బుడమేరును ఆక్రమించుట మరియు స్థానికులు వివిధ రకాలైన చెత్త, చెదారాలు బుడమేరు లోనికి వేయుట జరుగుచున్నది. దాని వలన దోమలు, క్రిమి కీటకములు అభివృద్ధి చెంది స్థానికులకు పలు అనారోగ్య సమస్యలు ఉత్పన్నమవుతున్నవి. ఆ విషయమై విజయవాడ సెంట్రల్ MLA శ్రీ మల్లాది విష్ణువర్ధన్ గారు డివిజన్ పర్యటన నందు అధికారులకు బుడమేరు నందు చెత్తను తొలగించి, కరకట్టను చక్కగా సుందరీకరణ చేయవలసిందిగా సూచించడమైనది. సదరు MLA శ్రీ మల్లాది విష్ణువర్ధన్ గారి సూచనలు చేపట్టుటకు **రాజరాజేశ్వరి పేట నుండి అయోధ్యానగర్ వరకు (బుడమేరు బ్రిడ్జి)** రీచ్-1 వరకు అభివృద్ధి పరచుటకు రూ.950.00 లక్షలు CR No.129, Dt.14-02-2020 నందు ఇరిగేషన్ డిపాజిట్ ఫండ్ రూ.47.52 కోట్ల లో మిగిలిన నిధుల నుండి చేపట్టుటకు కౌన్సిల్ ఆమోదము తెలిపియున్నారు. గవర్నమెంట్ వారు GO.Rt.No.327 MA&UD(Budget) Department, Dt.23.07.2020 నందు పరిపాలనా ఆమోదము తెలిపియున్నారు.

అందుపై కమీషనరు గారి ఆదేశాల ప్రకారము M/s. NSS. Associates, Hyderabad Consultant వారు ఇరిగేషన్ డిపార్ట్ మెంట్ వారితో Budameru Rivulet Flow ను సమగ్రముగా సర్వే చేసి DPR తయారుచేసి యున్నారు.

అందులో Rajarajeswari pet నుండి బుడమేరు బండ్ పూర్తిగా లేని కారణంగా ఇరిగేషన్ అధికారులు బండును మార్కింగ్ చేయవలసి యున్నది. మరియు ఇక్కడ బుడమేరు సుందరీకరణ పనులు లేటు అవుతున్నాయి కనుక ఇప్పుడు బుడమేరు బండ్ పూర్తిగా ఆక్రమణలు తొలగించిన ప్రదేశము నందు అనగా Rejuvenation of Budameru Canal Bund from Budameru Bridge to Madhura Nagar Bridge (Reach-2) Consultant వారు రూ.950.00 లక్షలకు అంచనాలు తయారుచేసి యున్నారు.

| S. No | Sanctioned Nomenclature of work | | Sanctioned Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|---|
| 1 | Rejuvenation of Budameru Canal Bund from Rajarajeswaripet to Ayodhya Nagar (Budameru Bridge) Reach-1 | Rejuvenation of Budameru Canal Bund from Budameru Bridge to Madhura Nagar Bridge (Reach-2) | 950.00 |

కావున పైన తెలిపిన స్థల మార్పు చేసిన Rejuvenation of Budameru Canal Bund from Budameru Bridge to Madhura Nagar Bridge (Reach-2) అంచనాలను పరిపాలనా ఆమోదము కొరకు గవర్నమెంట్ వారిని కోరుచూ వ్రాసిన ప్రియాంబులను కౌన్సిల్ వారి ముందు ఉంచటమైనది.

(Rc.E11-121642/2020)

2/108- విజయవాడ నగరపాలక సంస్థ సెంట్రల్ నియోజక వర్గము 1వ డివిజన్ గుణదల నందు గల మునిసిపల్ ఎంప్లాయిస్ లే-అవుట్ నందు పూర్వము రబ్బీష్ రోడ్లు వేసి ఉన్నవి. సదరు రోడ్లను అభివృద్ధి చేయవలసినదిగా మునిసిపల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ వారు, కమీషనర్ నగరపాలక సంస్థ వారికి విన్నవించుకొనియున్నారు. తద్వారా ఉద్యోగస్తులు తమకు కేటాయించిన స్థలముల నందు ఇళ్ళు నిర్మించుకొనుటకు అవకాశము కలదు.

కమీషనర్ గారు మునిసిపల్ ఎంప్లాయిస్ లే-అవుట్ ను పరిశీలించి, లే-అవుట్ మధ్యలో గల అంతర్గత రోడ్డును నిర్మించుట వలన అన్ని ప్లాట్లకు రోడ్డు దగ్గర అవుతుందని, అందువలన త్వరగా ఇళ్ళ నిర్మాణము చేయుటకు అవకాశము కలదని అదేశించినారు. కావున అధికారులు సదరు స్థలమును పరిశీలించి, లే-అవుట్ మధ్యగల రోడ్డునకు తారు రోడ్డు వేయుటకు రూ.169.00 లక్షలతో అంచనాలు తయారుచేసినారు.

| Sl. No. | Name of the Work | Estimate Amount (Rs. In Lakhs) |
|---|---|---|
| 1 | Providing BT Road with Hot Mix process for the roads in Municipal Employees Layout, Gunadala in $1^{st}$ Division. | 169.00 |

కావున పైన తెలుపబడిన పనికి అగు వ్యయమును వి.యం.సి. సాధారణ నిధుల నుండి చేపట్టుటకు పరిపాలన ఆమోదము కొరకు మరియు e-ప్రొక్యూర్మెంట్ పద్ధతిన టెండర్లు పిలుచుటకు అనుమతి కోరుతూ కౌన్సిల్ వారి ముందు ఉంచడమైనది.

(Rc. E11-102191/2021)

3/109- విజయవాడ నగరపాలక సంస్థ నందు ప్రతిరోజు సుమారుగా 525 మెట్రిక్ టన్నుల చెత్త ఉత్పన్నమగుచున్నది. తదుపరి ఈ చెత్తను నగరములో వివిధ వార్డుల యందు ఉంచిన డంపర్ మరియు కంపాక్టర్ బిన్నులు నిండిన పిదప డంపర్ ప్లేసర్ మరియు కంపాక్టర్ వాహనముల ద్వారా సింగ్ నగర్ ట్రాన్స్ ఫర్ స్టేషన్ మరియు ఆటోనగర్ ట్రాన్స్ ఫర్ స్టేషన్ల కు తరలించి చెత్తను బిగ్ టిప్పర్ వాహనాల ద్వారా పాతపాడు డంపింగ్ యార్డ్ కు తరలించుట జరుగుచున్నది.

డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఆదేశానుసారం పురపాలక సంఘము / నగరపాలక సంస్థల నుండి ఉత్పన్నమగు వ్యర్ధముల నుండి విద్యుత్ ఉత్పత్తి చేయు ప్రాజెక్ట్ ను స్థాపించుటకు గాను 06-02-2016 అగ్రిమెంట్ ప్రకారముగా జిందాల్ అర్బన్ వేస్ట్ మేనేజ్ మెంట్, (గుంటూరు) లిమిటెడ్ ను ఎంపిక చేయుట జరిగినది. కౌన్సిల్ వారి C.R No.81/325, తేది.03-11-2015 ఆమోదము ప్రకారము విజయవాడ నగరపాలక సంస్థలోని 64 డివిజన్ల నుండి రోజుకు ఉత్పన్నమగుచున్న సుమారుగా 525 మెట్రిక్ టన్నుల చెత్తను విజయవాడ నుండి జిందాల్ అర్బన్ వేస్ట్ మేనేజ్ మెంట్, (గుంటూరు) లిమిటెడ్ కు నగరపాలక సంస్థ స్వంత రవాణా ఖర్చులతో చెత్తను తరలించవలసి ఉన్నది. ప్రస్తుతం నగరపాలక సంస్థ యొక్క సొంత బిగ్ టిప్పర్ వాహనములకు తరుచు రిపేర్లు వచ్చుచున్నందున రోజు ఉత్పన్నమగుచున్న చెత్తను జిందాల్ అర్బన్ వేస్ట్ మేనేజ్ మెంట్, (గుంటూరు) లిమిటెడ్ కు తరలించుట కష్టతరమగును. ఎందుకనగా వాహనాలు 2009 మరియు 2011 మోడల్ వాహనాలు / 2.50 లక్షల కిలోమీటర్ల పైన తిరిగిన వాహనాలు అగుటవలన.

కావున నగరంలో ఉత్పనమగుచున్న చెత్తను సింగ్ నగర్ ట్రాన్స్ ఫర్ స్టేషన్, ఆటోనగర్ ట్రాన్స్ ఫర్ స్టేషన్ మరియు కృష్ణలంక ఏరియాలో నిర్మించబడు ట్రాన్స్ ఫర్ స్టేషన్ విజయవాడ నుండి జిందాల్ అర్బన్ వేస్ట్ మేనేజ్ మెంట్, (గుంటూరు) లిమిటెడ్ కు అగ్రిమెంట్ 6.3 క్లాజ్ ప్రకారముగా చెత్తను తరలించుట కొరకు, బిగ్ టిప్పర్ వాహనములను అద్దె ప్రాతిపదికన (అద్దె ఛార్జీలు, డ్రైవర్ల, క్లీనర్ల వేతనాలు మరియు అన్ని ఇంధనములు, టోల్ ఛార్జీలతో సహా) సప్లయర్ల ద్వారా కొటేషన్ తీసుకొనగా, వాటిలో తక్కువ కోడ్ చేసిన రేట్ ఆధారముగా 6 నెలలకు అంచనాలు తయారు చేయడమైనది. అంచనాల విలువ రూ.4,19,00,000/-లుగా వచ్చియున్నది.

కావున పైన పేర్కొనబడిన విధంగా చెత్తను సింగ్ నగర్ ట్రాన్స్ ఫర్ స్టేషన్, ఆటోనగర్ ట్రాన్స్ ఫర్ స్టేషన్ మరియు కృష్ణలంక ఏరియాలో నిర్మించబడు ట్రాన్స్ ఫర్ స్టేషన్ విజయవాడ నుండి జిందాల్ ప్లాంట్ నాయుడు పేట, గుంటూరు జిల్లా బిగ్ టిప్పర్ ద్వారా 1 కిలో మీటర్ నకు 1 టన్ను నకు (అద్దె ఛార్జీలు, డ్రైవర్ల, క్లీనర్ల వేతనాలు మరియు అన్ని ఇంధనములు, టోల్ ఛార్జీలతో సహా) తరలించుటకు గాను అగు అంచనాల విలువ రూ.419.00 లక్షలకు పరిపాలన ఆమోదము కొరకు, ప్రభుత్వం వారికి పంపుటకు టెండర్ పిలుచుటకు మరియు ఈ అంచనాలను నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ నిధుల నుండి ఖర్చు చేయుటకు కౌన్సిల్ వారికి వ్రాసిన ప్రియాంబులు అమోదము కోరుతూ ముందుంచటమైనది.

(Rc.V1-102195/2021)

4/110- కేంద్ర ప్రభుత్వము వారి ఉత్తర్వులు మరియు ఆదేశముల ప్రకారము ప్రతి సంవత్సరము నగరములో స్వచ్ఛ సర్వేక్షణ కార్యక్రమములు నిర్వహించబడుచున్నవి. 2020-2021వ సంవత్సరమునకు స్వచ్ఛ సర్వేక్షణకు సంబంధించిన పనులు అనగా పారిశుద్ధ్యము, చెత్త విభజన, ప్లాస్టిక్ నిషేధము మున్నగు కార్యక్రమములు నిర్వహించబడుచున్నవి.

విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని 64 శానిటరీ డివిజనుల యందు స్వచ్ఛ సర్వేక్షణ కార్యక్రమములో భాగముగా ప్రత్యేక పారిశుద్ధ్య పనులు నిర్వర్తించుటకుగాను 300 మంది ఒప్పంద కార్మికులను ఈ-ప్రొక్యూర్ మెంట్ ద్వారా టెండర్లు పిలిచి కాంట్రాక్టరునకు అప్పగించుటకుగాను మరియు సదరు పారిశుద్ధ్య పనులు 60 రోజుల పాటు, 64 శానిటరీ డివిజనులలో నిర్వహించుటకు అందులకు అగు వ్యయము రూ.72,00,000/- (60 రోజులు x రూ.400 x 300 మంది వర్కర్లు) అక్షరాల డెబ్బై రెండు లక్షల రూపాయలు మాత్రమే, మంజూరు చేయవలసినదిగాను మరియు టెండర్లు పిలిచి సదరు వర్కును అప్పగించుటకుగాను సదరు వ్యయమును స్వచ్ఛ సర్వేక్షణ నిధుల నుండి ఖర్చు చేయుటకుగాను కౌన్సిల్ వారిని కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.F1-101671/2021)

5/111- శ్రీ ఐ. విజయ కుమార్ మరియు ఇతర కోచ్ లు వారి యొక్క లేఖ నందు వారు విజయవాడ నగరపాలక సంస్థలో కోచ్ లుగా గత 20 సంవత్సరములుగా పనిచేయుచున్నారనియు, వారికి ప్రతి నెల రూ.8,000/- గౌరవ వేతనము చెల్లించుచున్నారనియు, వారికి కుటుంబ పోషణ నిమిత్తము సదరు వేతనము సరిపోవుటలేధనియు మరియు వారికి పి.యఫ్ మరియు ఇ.యస్.ఐ సౌకర్యములు కూడా లేవని తెలియచేయుచూ వారి కుటుంబ పోషణార్ధము గౌరవ వేతనమును రూ.8,000/- నుండి రూ.15,000/-లకు పెంచవలసినదిగా కోరియున్నారు.

అందుపై విజయవాడ నగరపాలక సంస్థ స్పోర్ట్స్ సెక్షన్ యందు 15 మంది కోచ్ లుగా (జిమ్, హాకీ, యోగా మరియు స్విమ్మింగ్ కోచ్ లు) కాంట్రాక్టు పద్దతిపై పనిచేయుచున్నారు. వీరికి ప్రస్తుతము రూ.8,000/- గౌరవ వేతనముగా ప్రతి నెలా చెల్లించుట జరుగుచున్నది.

విజయవాడ నగర పాలక సంస్థ స్పోర్ట్స్ సెక్షన్ యందు పనిచేయుచున్న 15 మంది కోచ్ లకు గౌరవ వేతనము రూ.8,000/- నుండి రూ.12,000/-లకు పెంచి ఏప్రిల్–2021 నుండి చెల్లించుటకు గాను అనుమతిని కోరుచూ అందుకు అగు ఖర్చు మొత్తము సంవత్సరమునకు రూ.21,60,000/- లు (12,000 x 15 మందికి x 12 నెలలు) మంజూరూ కోరుచున్న ఆఫీసు వారి సూచనను కౌన్సిల్ వారి ముందుంచడమైనది. సదరు మొత్తమును 2021-2022 సంవత్సరపు బడ్జెట్ అంచనాల యందు పొందుపరచటమైనది.

(ఆర్.సి.స్పోర్ట్స్-131379/2015)

6/112- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన రాజీవ్ నగర్ కమ్యూనిటీ హాల్ ను వృద్ధాశ్రమముగా మార్చుటకు మరియు దానిని విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యములో నిర్వహించుటకు కౌన్సిల్ వారి తీర్మానము నెం.16/63, ది.10-09-2020 నందు కౌన్సిల్ వారు ఆమోదము తెలిపినారు.

పైన తెలుపబడిన రాజీవ్ నగర్ వృద్ధాశ్రమమును VMC గెజిటెడ్ ఆఫీసర్స్ సొసైటీ వారు నిర్వహించుటకు అంగీకారము తెలుపుతూ కమీషనరు గారికి ప్రతిపాదన సమర్పించినారు. కావున VMC గెజిటెడ్ ఆఫీసర్స్ సొసైటీ వారు కోరిన విధంగా వృద్ధాశ్రమము నిర్వహణ నిమిత్తము, సిబ్బందితో సహా ప్రస్తుతము వున్న సదుపాయాలతో అనగా సి.సి చార్జీలు, వాటర్ బిల్లులు మొదలగు సదుపాయాలతో VMC గెజిటెడ్ ఆఫీసర్స్ సొసైటీ వారికి నిర్వహణ నిమిత్తము ఇచ్చుటకు కౌన్సిల్ వారి ముందు ఉంచిన ఆఫీసు వారి సూచన చదవడమైనది.

(Rc.U1- 120848/2020)

7/113- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ, కాకినాడ డిపో నందు ది.01-09-1999 సంవత్సరము నుండి విధులు నిర్వహిస్తున్న శ్రీమతి బి.వి.ఎల్. కుమారి, రన్నింగ్ స్టాఫ్ కండక్టర్ (స్టాఫ్ నెం.600528) అనారోగ్య కారణాల రీత్యా మరియు విజయవాడ నగరపాల సంస్థ అవసరాల దృష్ట్యా వారి యొక్క సేవలను జూనియర్ అసిస్టెంట్ గా ఓన్ పే పై ఫారిన్ సర్వీసు షరతులకు మరియు నిబంధనలకు లోబడి డెప్యుటేషన్ పై ఒక సంవత్సర కాలము అనగా ది.04-02-2020 నుండి 03-02-2021 వరకు వినియోగించుకొనుటకు కౌన్సిల్ వారు వారి తీర్మానము నెం.3/1090, ది.23-01-2020 నందు ఆమోదించియున్నారు. సదరు డెప్యుటేషన్ కాలము ది.03-02-2021 తో ముగియుచున్నది.

విజయవాడ నగరపాలక సంస్థ నందు పని చేయు సిబ్బందికి జి.ఓ.ఎం.ఎస్. నెం.81, ఎం.ఏ. & యు.డి. డిపార్టుమెంటు, ది.15-02-2019 ప్రకారము ట్రెజరి ద్వారా ది.01-04-2019 నుండి జీత భత్యములు చెల్లించుటకు ప్రభుత్వం వారు ఉత్తర్వులు ఇచ్చియున్నారు.

ప్రభుత్వ ఉత్తర్వుల ననుసరించి, శ్రీమతి బి.వి.ఎల్. కుమారి, రన్నింగ్ స్టాఫ్ కండక్టర్ (స్టాఫ్ నెం.600528) గారికి సంబంధించిన పోస్టు విజయవాడ నగరపాలక సంస్థ నందు మంజూరు చేయబడనందున వారికి ట్రెజరీ నుండి జీత భత్యములు చెల్లించుటకు వీలుపడదు. వారికి చెల్లించబడు జీత భత్యములు మొత్తము ఒక సంవత్సర కాలమునకు షుమారుగా రూ.7,15,000/- ఖర్చు అగును.

కావున, శ్రీమతి బి.వి.ఎల్. కుమారి, రన్నింగ్ స్టాఫ్ కండక్టర్ (స్టాఫ్ నెం.600528) యొక్క సేవలు జూనియర్ అసిస్టెంట్ గా విజయవాడ నగరపాలక సంస్థ నందు ది.03-02-2021 నాటికి ముగియుచున్నందున, వారి యొక్క సేవలు విజయవాడ నగరపాలక సంస్థ నందు అవసరమైనందున, వారి యొక్క సేవలను డెప్యుటేషన్ పై మరొక సంవత్సర కాలము అనగా ది.04-02-2021 నుండి ది.03-02-2022 వరకు జూనియర్ అసిస్టెంట్ గా వినియోగించుకొనుటకు మరియు జీత భత్యములను విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ పద్దు నుండి చెల్లించుటకు కౌన్సిల్ వారి ఆమోదము కోరుతూ వ్రాయబడిన ఆఫీసు వారి ప్రతిపాదనను చదవడమైనది.

(Rc.C24-101435/2020)

8/114- దరఖాస్తుదారులు రీజనల్ సుపీరియర్, ది మిషనరీస్ ఆఫ్ చారిటి గారు తమ దరఖాస్తులో విజయవాడ సెంట్రల్ మండలం లోని బందరు కాలువ ఎడమ భాగంగా గల వాటర్ రిసోర్సెస్ వారి స్థలము నుండి 400 చ.గజముల స్థలమును జి.ఓ.ఎం.ఎస్.నెంబరు 364, Revenue (Lands.IV) Department, dated 02-12-2020 ద్వారా లీజు పద్ధతిపై అంగీకార ఒప్పందం ప్రకారం ది మిషనరీస్ ఆఫ్ చారిటి వారు పొందిన స్థలము విజయవాడ టౌన్ లోని రెవెన్యూ వార్డు నెంబరు:10, బ్లాకు నెంబరు:10, ఎన్.టి.ఎస్ నెంబరు: 328 (పాత ఎన్.టి.ఎస్ నెంబరు :352/ఎ2 మరియు 352/బి1ఎ) లోని 400 చ.గ లేక 334.45 చ.మీ ల స్థలమును పార్కు వినియోగము నుండి పబ్లిక్ & సెమి పబ్లిక్ వినియోగ మార్పిడి చేయవలసినదిగా కోరియున్నారు.

టౌన్ సర్వేయరు గారి రిమార్కుల ప్రకారము సదరు స్థలము విజయవాడ టౌన్ లోని రాఘవయ్య పార్కు నందు రెవెన్యూ వార్డు నెంబరు:10, బ్లాకు నెంబరు:10, ఎన్.టి.ఎస్. నెంబరు: 328 గా గల సర్కారు పోరంబోకు స్థలముగా PWD వారి భూమి అయివున్నదనియు సదరు భూమికి ఉత్తరం వైపు ఎం.జి.రోడ్డు 120'-0" ZDP లో ప్రభావిత స్థలము 136 చ.గజములుగా కలదని తెలియజేసియున్నారు. ప్రతిపాదిత ZDP రోడ్డు వెడల్పు పోను మిగిలిన ప్రతిపాదిత స్థలము మొత్తం 264.00. చ.గ లేక 220.74 చ.మీ గా తెలియజేసినారు.

జోనల్ డెవలప్మెంట్ ప్లాను (ZDP) ప్రకారము సదరు స్థలము పార్కు వినియోగముగా మార్క్ చేయబడినది మరియు సదరు స్థలమునకు ఉత్తరం వైపున 86'-0" అడుగుల వెడల్పు రోడ్డు కలదు. ప్రతిపాదిత 120'-0" అడుగుల వెడల్పు విస్తరణ నిమిత్తము 17'-0" అడుగులు మినహాయించవలసి వున్నది. సదరు ప్రతిపాదిత స్థలమునకు తూర్పు వైపున అర్జీదారుకు చెందిన భవన నిర్మాణాలు పబ్లిక్ & సెమి పబ్లిక్ గా అభివృద్ధి చెంది వున్నవి. గతములో సదరు ఏరియా పార్కు (రాఘవయ్య పార్కు) వినియోగముగా వున్నది. సదరు ప్రతిపాదిత పార్క్ వినియోగ స్థలమును పబ్లిక్ & సెమి పబ్లిక్ వినియోగముగా చేయు అవకాశము కలదు.

ది.23-4-16 గల ప్రభుత్వము వారి ఉత్తర్వులు నెం.95 ఎం.ఎ & యు.డి డిపార్టుమెంటు వారు భూ వినియోగ మార్పిడి చేయు అధికారము ఎగ్జిక్యూటివ్ కమిటి, ఎ.పి.సి.ఆర్.డి.ఎ వారికి బదలాయించియున్నారు.

కావున విజయవాడ టౌన్ లోని రాఘవయ్య పార్కు నందు గల రెవెన్యూ వార్డు నెంబరు:10, బ్లాకు నెంబరు:10, ఎన్.టి.ఎస్.నెంబరు:328 గా గల మొత్తం 264.00. చ.గ లేక 220.74 చ.మీ ల స్థలమును పార్కు వినియోగము నుండి పబ్లిక్ & సెమి పబ్లిక్ వినియోగ మార్పిడి చేయుటకు గాను కమీషనరు, ఎ.పి.ఎం.ఆర్.డి.ఎ వారికి భూ వినియోగ మార్పిడి చేయుటకు గాను కౌన్సిల్ తీర్మానమును పంపుటకు గౌరవ కౌన్సిల్ వారి ముందు ఉంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(ఆర్.సి.జి1-102104/2021)

9/115- శ్రీమతి K.విజయ S.A.(English) ఎంప్లాయ్ కోడ్ నెం.5187 గారు ప్రస్తుతము విజయవాడ నగరపాలక సంస్థలో S.T.V.R.M.C. హైస్కూల్, దుర్గాపురం, విజయవాడ నందు పని చేయుచున్నానని తన వ్యక్తిగత కారణాల దృష్ట్యా, స్వచ్ఛంద పదవీ విరమణ పొందుటకు నిర్ణయించుకున్నందున తనను ది:28-02-2021 నుండి అమలయ్యే విధముగా పదవీ విరమణ పొందుటకు అనుమతించవలసినదిగా, సదరు అర్జీని రూల్ నెం.44 ఆఫ్ Andhra Pradesh State Revised Pension Rules ప్రకారము సదరు అర్జీని నోటీసుగా భావించి పదవీ విరమణ పొందుటకు అనుమతించవలసినదిగా కోరియున్నారు.

Andhra Pradesh State Revised Pension Rules.44 ప్రకారము ఎవరైనా ఉద్యోగి 20 సంవత్సరముల సర్వీసు లేదా 60 సంవత్సరముల లోపు వయస్సు ఉన్న యెడల స్వచ్ఛంద పదవీ విరమణకు అర్హత కలిగియుండురు. సదరు అర్జీదారురాలైన శ్రీమతి K.విజయ, S.A.(English) గారు **ది:** 31-12-1986వ తేదీన సర్వీసు నందు చేరియున్నారు. ఇప్పటికి 35 సంవత్సరముల సర్వీసు పూర్తి అయి ఉన్నది. వారి డేట్ అఫ్ బర్త్ 29-11-1961 గా నమోదై యున్నది. వారికి సాధారణ పరిస్థితులలో ది: 30-11-2021 వరకు సర్వీసు మిగిలియున్నది. పై పేర్కొన్న రూల్.44 ప్రకారము 3 నెలల ముందస్తు నోటీసు జారీ చేసియున్నందున, 35 సంవత్సరముల సర్వీసు పూర్తి అయివున్నందున వారు స్వచ్ఛంద పదవీ విరమణ పొందుటకు అర్హులు.

పై స్వచ్ఛంద పదవీ విరమణ అర్జీపై పునరాలోచించుకొనుటకు గాను ది:15-12-2020 నోటీసు జారీ చేసిన దరిమిలా ది.21-12-2020న వారి లేఖ ద్వారా సదరు పదవీ విరమణ నిర్ణయాన్ని **శ్రీమతి** K.విజయ, S.A.(English) గారు ధృవీకరించియున్నారు. అర్జీదారురాలు ప్రస్తుతము School Assistant గా విధులు నిర్వర్తించుచున్నందున వారి నిర్ణాయాధికారము కౌన్సిల్ వారిదై యున్నందున సదరు **శ్రీమతి K.విజయ, S.A.(English)** గారిని **ది:28-02-2021** సాయంత్రము నుండి పదవీ విరమణ చేయుటకుగాను అనుమతి కోరుచూ వ్రాసిన ఆఫీసు వారి సూచనను కౌన్సిల్ వారి ఆమోదము కొరకు ఉంచడమైనది.

(ఆర్.సి.K3-120856/2020)

10/116- విజయవాడ నగరపాలక సంస్థ సెంట్రల్ నియోజక వర్గము నందు గల ఇన్నర్ రింగ్ రోడ్డును పూర్వము అప్పటి ఉడా అథారిటీ వారు NH-5 మరియు NH-8 లను కలుపుతూ వేసినారు. సదరు రోడ్డు ఇప్పుడు నిర్వహణ కొరకు నగరపాలక సంస్థకు బదిలీ చేయడమైనది.

ప్రస్తుతము ఈ రోడ్డు పూర్తిగా గోతులు పడి వాహనదారులకు మరియు పాదచారులకు చాలా ఇబ్బందులు, సదరు గోతుల వలన చిన్న చిన్న ప్రమాదములు కూడా జరుగుచున్నవి.

కావున, అధికారుల ఆదేశముల మేరకు ఇన్నర్ రింగ్ రోడ్డునకు జక్కంపూడి రోడ్డు నుండి నూజివీడు రోడ్డు వరకు మరియు నూజివీడు రోడ్డు నుండి రామవరప్పాడు రింగు వరకు పెద్ద పెద్ద గోతులను పూడ్చి తారు రోడ్డు ప్యాచ్ వర్కు చేయుటకు గాను రూ.54.78 లక్షలతో అంచనాలు తయారు చేయడమైనది.

| Sl.No. | Name of the Work | Estimate Amount (Rs. In lakhs) |
|---|---|---|
| 1 | Providing BT patch work with Hot Mix process to Inner Ring Road from Jakkampudi Road to Nuzvid Road and Nuzvid to Ramavarappadu Ring. | 54.78 |

కావున పైన తెలుపబడిన పనికి అగు వ్యయమును VMC సాధారణ నిధుల నుండి చేపట్టుటకు పరిపాలన ఆమోదము కొరకు మరియు ఇ-ప్రొక్యూర్మెంట్ పద్ధతిన టెండర్లు పిలుచుటకు అనుమతిని కోరుతూ కౌన్సిల్ వారి ముందు ఉంచటమైనది.

(Rc.E11-102223/2021)

11/117- శ్రీమతి డి. పద్మావతి గారు విజయవాడ నగర పాలక సంస్థలో ప్రస్తుతము సూపరింటెండెంట్ గా పని చేయుచున్నానని తన అనారోగ్య కారణము మరియు కుటుంబ సమస్యల దృష్ట్యా స్వచ్ఛంద పదవీ విరమణ పొందుటకు నిర్ణయించుకొనినానని కనుక తనను ది:28-02-2021 నుండి అమలయ్యే విధముగా స్వచ్ఛంద పదవీ విరమణ చేయుటకు అనుమతించవలసినదిగాను, సదరు అర్జీని రూల్ నెం.44 ఆఫ్ Andhra Pradesh State Revised Pension Rules ప్రకారము నోటీసుగా భావించి స్వచ్ఛంద పదవీ విరమణకు అనుమతించవలసినదిగా కోరియున్నారు.

Andhra Pradesh State Revised Pension Rules.44 ప్రకారము ఎవరైనా ఉద్యోగి 33 సంవత్సరముల సర్వీసు లేదా 58 సంవత్సరముల లోపు వయస్సు ఉన్న యెడల స్వచ్ఛంద పదవీ విరమణకు అర్హత కలిగియుండుదురు. సదరు అర్జీదారురాలైన శ్రీమతి డి. పద్మావతి గారు ది:03-07-1985 వ తేదీన జూనియర్ అసిస్టెంట్ గా సర్వీసు నందు చేరియున్నారు. దరిమిలా సీనియర్ అసిస్టెంట్ మరియు సూపరింటెండెంట్ గా పదోన్నతి పొందినారు. ప్రస్తుతము సూపరింటెండెంటుగా విధులు నిర్వర్తించుచున్నారు. ఇప్పటికి 35 సంవత్సరముల సర్వీసు పూర్తి అయివున్నది. వారి పుట్టిన తేది.15-05-1961 గా నమోదై యున్నది. వారికి సాధారణ పరిస్థితులలో ది:31-05-2021 వరకు సర్వీసు మిగిలియున్నది. పై పేర్కొన్న రూలు 44 ప్రకారము 3 నెలల ముందస్తు నోటీసు జారీ చేసియున్నందున, 35 సంవత్సరముల సర్వీసు పూర్తి అయివున్నందున వారు స్వచ్ఛంద పదవీ విరమణకు అర్హులు.

కావున, పై స్వచ్ఛంద పదవీ విరమణ అర్జీపై పునరాలోచించుకొనుటకుగాను ది:22-12-2020న నోటీసు జారీ చేసిన దరిమిలా ది:23-12-2020న వారి లేఖ ద్వారా సదరు స్వచ్ఛంద పదవీ విరమణ నిర్ణయాన్ని శ్రీమతి డి. పద్మావతి గారు ధృవీకరించియున్నారు. అర్జీదారురాలు ప్రస్తుతము ఎడ్యుకేషన్ సెక్షన్ నందు సూపరింటెండెంటుగా విధులు నిర్వర్తించుచున్నందున వారి నియామక అధికారము కౌన్సిల్ వారిదైయున్నందున సదరు శ్రీమతి డి. పద్మావతి, సూపరింటెండెంటు వారిని ది:28-02-2021 సాయంత్రము నుండి పదవీ విరమణ చేయుటకుగాను అనుమతి కోరుచూ వ్రాసిన ఆఫీసు వారి సూచనను కౌన్సిల్ వారి ఆమోదము కొరకు ఉంచడమైనది.

(C1-121043/2020 -- ENo.868299)

12/118- శ్రీమతి యం. నిర్మల జ్యోతి గారు విజయవాడ నగరపాలక సంస్థలో ప్రస్తుతము సీనియర్ అసిస్టెంట్ (ప్రమోషన్ నిలుపుదల చేసిన సూపరింటెండెంట్) గా పని చేయుచున్నానని తన భర్త గారి ఆరోగ్యము సరిగాలేని కారణముగాను మరియు కుటుంబ సమస్యల దృష్ట్యా స్వచ్ఛంద పదవీ విరమణ పొందుటకు నిర్ణయించుకున్నందున కనుక తనను ది:30-04-2021 నుండి అమలయ్యే విధముగా స్వచ్ఛంద పదవీ విరమణ చేయుటకు అనుమతించవలసినదిగాను, సదరు అర్జీని రూల్ నెం.44 ఆఫ్ Andhra Pradesh State Revised Pension Rules ప్రకారము నోటీసుగా భావించి స్వచ్ఛంద పదవీ విరమణకు అనుమతించవలసినదిగా కోరియున్నారు.

Andhra Pradesh State Revised Pension Rules.44 ప్రకారము ఎవరైనా ఉద్యోగి 33 సంవత్సరముల సర్వీసు లేదా 58 సంవత్సరములలోపు వయస్సు ఉన్న యెడల స్వచ్ఛంద పదవీ విరమణకు అర్హత కలిగియుందురు. సదరు అర్జీదారురాలైన శ్రీమతి యం. నిర్మల జ్యోతి గారు ది:31-03-1986 వ తేదీన జూనియర్ అసిస్టెంట్ గా సర్వీసులో చేరియున్నారు. దరిమిలా సీనియర్ అసిస్టెంట్ మరియు సూపరింటెండెంట్ గా పదోన్నతి పొందినారు. ప్రస్తుతము సూపరింటెండెంటుగా విధులు నిర్వర్తించుచున్నారు. ఇప్పటికి 35 సంవత్సరముల సర్వీసు పూర్తి చేయడమైనది. వారి పుట్టిన తేది.10-06-1964 గా నమోదై యున్నది. వారికి సాధారణ పరిస్థితులలో ది:30-06-2024 వరకు సర్వీసు మిగిలియున్నది. పై పేర్కొన్న రూలు 44 ప్రకారము 3 నెలల ముందస్తు నోటీసు జారీ చేసియున్నందున, 35 సంవత్సరముల సర్వీసు పూర్తి అయివున్నందున వారు స్వచ్ఛంద పదవీ విరమణ పొందుటకు అర్హులు.

పై స్వచ్ఛంద పదవీ విరమణ అర్జీపై పునరాలోచించుకొనుటకుగాను ది:21-01-2021న నోటీసు జారీ చేసిన దరిమిలా ది:27-01-2021న వారి లేఖ ద్వారా సదరు స్వచ్ఛంద పదవీ విరమణ నిర్ణయాన్ని శ్రీమతి యం. నిర్మల జ్యోతి గారు ధృవీకరించియున్నారు. అర్జీదారురాలు ప్రస్తుతము పబ్లిక్ హెల్త్ సెక్షన్ నందు సీనియర్ అసిస్టెంట్ (ప్రమోషన్ నిలుపుదల చేసిన సూపరింటెండెంట్) గా విధులు నిర్వర్తించుచున్నందున వారి నియామక అధికారము కౌన్సిల్ వారిదైయున్నందున సదరు శ్రీమతి యం. నిర్మల జ్యోతి, సీనియర్ అసిస్టెంట్ (ప్రమోషన్ నిలుపుదల చేసిన సూపరింటెండెంట్) వారిని ది:30-04-2021 సాయంత్రము నుండి పదవీ విరమణ చేయుటకుగాను అనుమతి కోరుచూ వ్రాసిన ఆఫీసు వారి సూచనను కౌన్సిల్ వారి ఆమోదము కొరకు ఉంచడమైనది.
(C1-100437/2021 -- ENo.871760)

13/119- విజయవాడ నగరపాలక సంస్థ నందు JnNURM గ్రాంటు క్రింద ఆమోదమైన రూ.258.74 కోట్ల DPR మరియు రూ.49.12 కోట్ల DPRలలో ఈ క్రింద పేర్కొనబడిన 2 పనులను M/s. Seetharam & Co, Vijayawada వారిచే చేపట్టి పని పూర్తి చేయుట జరిగినది. పని మరియు వాటి యొక్క బిల్లుల చెల్లింపు వివరములు ఈ క్రింది విధముగా ఉన్నవి.

| క్ర.సం. | పని పేరు | అంచనా విలువ రూ. లక్షలలో | నిధులు | బిల్లు వివరాలు | |
|---|---|---|---|---|---|
| | | | | చెల్లించినవి | పెండింగు లో వున్నవి |
| 1 | Construction of Box Culvert across the By-Pass Road at Urmila Subba Rao Nagar and Out fall drain along Crombay Road. | 25.02 | JnNURM Storm water Drains Rs.49.12 Cr. G.O.Rt.No.5, MA&UD Dept., Dt.03.01.2007 | 4 Bills Rs.77,65,281/- | 5th & Final Bill Rs.8,84,608/- |
| 2 | Construction of Primary Health Centre Building at Jakkampudi. | 25.00 | JnNURM – BSUP Housing Rs.258.74 Cr DPR | 2Bills Rs.17,00,075/- | 3rd & Final Bill Rs.5,29,422/- |

ఇందు నిమిత్తము సమర్పించునది ఏమనగా JnNURM స్కీము ముగిసిపోయి అందు బిల్లులు చెల్లించుటకు నిధులు లభించని కారణమున పైన పేర్కొన్న పెండింగ్ బిల్లుల యొక్క మొత్తము అనగా రూ.14,14,030/- ను నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి చెల్లించుటకు ఆమోదము కొరకు కౌన్సిల్ వారి ముందుంచడమైనది. (Rc.E12-120820/2011)

14/120- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని 64 శానిటరీ డివిజన్ల యందు ప్రతిరోజు ప్రతి ఇంటి నుండి చెత్తను సేకరించడము జరుగుచున్నది. సదరు, చెత్తను తడి మరియు పొడి చెత్తగా విభజించి గృహ యజమానుల నుండి రెండు ప్లాస్టిక్ చెత్తబుట్టలు (బ్లూ మరియు గ్రీన్) ద్వారా సేకరించడము జరుగుచున్నది. సేకరించిన చెత్తను వాహనముల ద్వారా డంపింగ్ యార్డుకు తరలించడము జరుగుచున్నది.

2016 సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ మరియు స్వచ్ఛ సర్వేక్షణ్ నియమ నిబంధనల ప్రకారము నగరపాలక సంస్థ పరిధిలో యూజర్ ఛార్జీలు గృహ యజమానుల నుండి మరియు వ్యాపారస్తుల నుండి వసూలు చేయవలసి యున్నది.

కావున, సదరు 2016 సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ నియమ నిబంధనల ప్రకారము గృహ యజమానుల నుండి మరియు వ్యాపారస్తుల నుండి యూజర్ ఛార్జీలు వసూలు చేయుటకు గాను ఈ క్రింది విధముగా నిర్ణయించడమైనది.

**1) నివాస గృహ యజమానులు:**

1) 500ల చదరపు అడుగుల లోపు నివాస గృహ యజమానుల నుండి నెలకు రూ.10/- చొప్పున యూజర్ చార్జీలుగా.

2) 500ల చదరపు అడుగుల పై బడిన నివాస గృహ యజమానుల నుండి నెలకు రూ.30/- చొప్పున యూజర్ చార్జీలుగా.

**2) వ్యాపారస్తులు:**

1) 500ల చదరపు అడుగుల లోపు వ్యాపారస్తులు నుండి నెలకు రూ.30/- చొప్పున యూజర్ చార్జీలుగా.

2) 500ల చదరపు అడుగుల పై బడిన వ్యాపారస్తులు నుండి నెలకు రూ.50/- చొప్పున యూజర్ చార్జీలుగా.

**3) ఎక్కువ చెత్త ఉత్పత్తి చేయువారు:**

ప్రతి నిత్యము 50 కేజిల కన్నా ఎక్కువ చెత్త ఉత్పత్తి చేయువారు విజయవాడ నగరపాలక సంస్థ వారిచే ఏర్పాటు చేయబడిన ఏజెన్సీ ద్వారా ప్రతి 5 కేజీలకు రూ.1/- చొప్పున యూజర్ ఛార్జీలుగా వసూలు చేయుటకు.

కావున, పైన తెలిపిన విధముగా యూజర్ ఛార్జీలు **ఏప్రిల్-2021** నుండి వసూలు చేయుటకు గాను కౌన్సిల్ వారిని కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.F9-104181/2020)

15/121- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో గల రాజీవ్ గాంధీ పార్క్ నందు వినోదాత్మక వస్తువులను ఏర్పాటు చేయుటకు PPP మార్గమున RFP పిలిచి సదరు పనిని M/s. Jaan Entertainment Pvt. Ltd., విజయవాడ వారిచే 0.5 ఎకరముల స్థలములో ఏర్పాటు చేసి 5 సంవత్సరములు నిర్వహించుచూ రూ.25,51,001.00 ప్రీమియం నగరపాలక సంస్థకు ఇచ్చుటకు CR.No.MC/2020-2021/77, తేది:03-11-2020 ద్వారా ఆమోదించియున్నారు.

ఇందుములముగా తెలియచేయునది ఏమనగా, RFP పిలుచు సంధర్భమున Corrigendum, తేది:16-09-2020 నందు ఏజెన్సీ వారికి ఇచ్చు స్థలము 0.9 ఎకరములుగా పేర్కొనబడినది. మునుపు ఆమోదము తెలిపిన ప్రియాంబుల్ నందు 0.5 ఎకరములుగా పొరపాటున పేర్కొనబడినది.

కావున, రాజీవ్ గాంధీ పార్క్ నందు వినోదాత్మక వస్తువులు ఏర్పాటు చేయుటకు గాను 0.5 ఎకరములకు బదులు 0.9 ఎకరములు స్థలమును M/s Jaan Entertainment Pvt. Ltd., విజయవాడ వారికి కేటాయించుటకు సవరణను ఆమోదము కొరకు కౌన్సిల్ వారి ముందుంచడమైనది.

(ఆర్.సి. సిఇ -102996/2020)

16/122- Read the Standing Committee Resolution No.76, Dt.16-05-2002 in which it was resolved to approve the highest bid of Sri A.Sriram for leasing out 34 shops in CVR Commercial Complex. Accordingly, the lessee was allotted shops vide proceedings Rc.A4-6460/2001, Dt.18-05-2002 and he was in possession of the said shops from 19-05-2003. As per the Terms and Conditions No.14 of the lease agreement, the lessee can Sub-lease the shops. Accordingly, he has sub-leased the shops to third persons and since then the lessee is continuing to pay the rent on an enhancement @ 33 1/3% for every three years and at present the lease was extended up to 18-05-2021.

Further to submit that, the following Sub-lessees of Shop Nos. as noted against their names have requested in their common representation Dt.04-02-2021 have requested to mutate the shops in their favour and they have agreed to pay mutation charges whatever fixed by the Vijayawada Municipal Corporation and also stated that they will not claim the lease hold rights after completion of 25 years of lease period from the date of original allotment to Sri A.Sriram i.e., from 19-05-2003 and also submitted Notarized No Objection Certificate submitted by the original lessee Sri A.Sriram stating that he has no objection to effect mutation in favour of the said Sub-lessees.

| Sl. No. | Name of the Sub-lessee (Sarvasri) | Shop No. |
|---|---|---|
| 1 | 2 | 3 |
| 1 | Katakamsetty Sri Lakshmi, W/o Rama Krishna | B28 |
| 2 | Malla Ratnasekhar, S/o Surya Narayana | D8 |
| 3 | Krovi Lavanya, W/o Vamsidhar | D9 |
| 4 | Yenumula Anand Babu, S/o Venkatarayudu | D13 |

Also read the earlier Council Resolution Nos.95, Dt.21-12-2019 and 45, Dt.20-08-2020 in which the Council resolved to effect mutations in respect of 30 Sub-lessees duly collecting 20 months rent as mutation charges.

Hence, the representation of the above Sub-lessees of CVR Commercial Complex requesting for mutation of the lease hold rights of those shops in their favour is placed before the Council for its decision and for effecting mutations duly collecting 20 months rent as mutation charges.
(Rc.N3-143194/2019)

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు:
ప్రత్యేక అధికారి, నగరపాలక సంస్థ, విజయవాడ మరియు
జిల్లా కలెక్టరు, కృష్ణా వారికి.
నకలు: అందరు అధికారులకు,
,, కమీషనరు గారి టేబుల్ నకు,
,, నోటీసు బోర్డునకు.

**పుర పరిపాలనా శాఖ**

నుండి:
శ్రీ జి.చంద్రయ్య, బి.ఏ.,
సెక్రటరీ.
విజయవాడ నగరపాలక సంస్థ,
విజయవాడ.

**టు:**
మహారాజశ్రీ ప్రత్యేక అధికారి,
నగరపాలక సంస్థ, విజయవాడ
మరియు జిల్లా కలెక్టర్,
కృష్ణా.

తేది.10-02-2021

ఆర్యా / ఆర్యాణి,

విషయము: సమావేశములు – కౌన్సిల్ సాధారణ సమావేశములు – తీర్మానములు – పంపుట – గురించి.

***

ది.10-02-2021 బుధవారం ఉదయం గం.10-30 ని.లకు జరిగిన కౌన్సిల్ సాధారణ సమావేశపు తీర్మానములు పంపడమైనది.

భవదీయ,

సెక్రటరీ.

నకలు: అందరు అధికారులకు మరియు
అందరు సూపరింటెండెంటులకు.
నకలు: కమీషనరు గారి టేబుల్ నకు.

**ది.10-02-2021 బుధవారం ఉదయం గం.10-30 ని.లకు జరిగిన కౌన్సిల్ వారి సమావేశపు తీర్మానములు**

| | |
|---|---|
| 1/107 | ఆమోదించడమైనది. |
| 2/108 | ఆమోదించడమైనది. |
| 3/109 | ఆమోదించడమైనది. |
| 4/110 | ఆమోదించడమైనది. |
| 5/111 | ఆమోదించడమైనది. |
| 6/112 | ఆమోదించడమైనది. |
| 7/113 | ఆమోదించడమైనది. |
| 8/114 | ఆమోదించడమైనది. |
| 9/115 | ఆమోదించడమైనది. |
| 10/116 | ఆమోదించడమైనది. |
| 11/117 | ఆమోదించడమైనది. |
| 12/118 | ఆమోదించడమైనది. |

| | |
|---|---|
| 13/119 | ఆమోదించడమైనది. |
| 14/120 | ఆమోదించడమైనది. |
| 15/121 | ఆమోదించడమైనది. |
| 16/122 | ఆమోదించడమైనది. |

సం./-ఎ.ఎండి.ఇంతియాజ్,

ప్రత్యేక అధికారి,

నగరపాలక సంస్థ, విజయవాడ

మరియు జిల్లా కలెక్టర్, కృష్ణా.

// నకలు //

సెక్రటరీ,

విజయవాడ నగరపాలక సంస్థ.